ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





స్నేహ సొసైటీలో కేక్ కట్ చేస్తున్న సభ్యులు.. కేరళ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు

ఇందూరు(నిజామాబాద్ అర్బన్)/నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ నగరంతోపాటు నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలు కేక్‌లను కట్ చేసి సంబురాలు నిర్వహించారు. మారుతినగర్‌లోగల స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. బ్రహ్మకుమారీల నిజామాబాద్ శాఖ బాధ్యురాలు సునీత దీదీ కేక్ కట్ చేసి, వేడుకలు నిర్వహించారు. అలాగే నగరంలో కేరళ సమాజం అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర, క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. యువతులు నృత్యాలు చేశారు. మొదటిసారిగా కేరళ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు జరుపుకోవ డం చాలా సంతోషంగా ఉందని అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు.



నృత్యాలు చేస్తున్న యువతులు

జిల్లాలో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టరేట్‌లో కలెక్టర్ నారాయణరెడ్డిని, సీపీ నాగరాజును ఆదివారం వివిధ శాఖల ఉద్యోగులు, పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ప్రజాప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి నోట్‌బుక్స్ అందించారు. అలాగే రూరల్ ఎమ్మెల్యేను పలువురు ప్రజా ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. –ఖలీల్‌వాడి/మోపాల్/సుభాష్‌నగర్



సీపీ కేఆర్ నాగరాజును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న టీఎన్‌జీవో నాయకులు







కలెక్టర్, అదనపు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు.. కేక్ కట్ చేస్తున్న కలెక్టర్.. కలెక్టర్‌కు కేక్ తినిపిస్తున్న ఏవో ప్రశాంత్





సీపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న డీసీపీ అరవింద్‌బాబు.. బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో..



ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో..



రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో..





ఎమ్మెల్యే బాజిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ వీజీగౌడ్.. డీసీసీబీ డైరెక్టర్లు, సొసైటీ చైర్మన్లు



సీపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు..



రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



సీపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న బోధన్ డివిజన్ పోలీసులు



సీపీని కలిసిన ఆర్మూర్ డివిజన్ ఏసీపీ ప్రభాకర్, సీఐలు, ఎస్సైలు



సీపీని కలిసిన నిజామాబాద్ డివిజన్ పోలీసులు

క్లుప్తంగా

కోటి సంతకాల సేకరణ



నిజామాబాద్‌అర్బన్: దళిత శక్తి పోగ్రాం ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. దళిత శక్తి పోగ్రాం వ్యవస్థాపకుడు విశారదన్ మహరాజ్ చేపట్టిన 10వేల కిలోమీటర్ల పాదయాత్రకు సంఘీభావంగా కార్యక్రమాన్ని చేపట్టినట్లు డీఎస్పీ ప్రతినిధులు తెలిపారు. దళిత శక్తి ప్రోగ్రాంకు అన్ని వర్గాల నుంచి ఎంతో మద్దతు లభిస్తున్నట్లు పేర్కొన్నారు. నాయకులు గద్దల రమేష్ మాహరాజ్ సంతోష్, సాయినాథ్, సుదర్శన్, ప్రసాద్, వినోద్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అమర వీరులకు ఘన నివాళి



నిజామాబాద్‌నాగారం: కోరేగావ్ యుద్ధంలో అమరులైన మహార్ సైనికులకు ఆదివారం నగరంలో జిల్లా మాలమహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల నాగరాజు, జిల్లా మాలమహానాడు సలహాదారుడు అలుక కిషన్, జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య,నాయకులు అమృత్‌కుమార్, కిష్టయ్య, ప్రభాకర్, రాజేంద్రప్రసాద్, వెంకటరమణ, సాయన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పంటలకు మద్దతు ధర ప్రకటించాలి



నిజామాబాద్ కల్చరల్: కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను విడనాడి రైతుల పంటలకు మద్దతు ధర ఇవ్వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వెల్పూరు భూమయ్య డిమాండ్ చేశారు. అర్సపల్లిలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు లక్షలోపు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డివిజన్ అధ్యక్షుడు నర్సయ్య, నాయకులు గోపాల్, సాయిలు, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయంలో అన్నదానం



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం ముబారక్‌నగర్ పెద్దమ్మతల్లి ఆలంలో ఆదివారం నూతన సంవత్సరం పురస్కరించుకుని జిల్లా పరిషత్ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు చైర్మన్ అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ పీపీ దాదాన్నగారి మధుసూదన్‌రావు, మనోహర్‌రావు, నీలంరెడ్డి, అంజయ్య, జీవన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కల్పతరువు దినోత్సవం



నిజామాబాద్ కల్చరల్: నగరంలోని రామకృష్ణ మిషన్, శ్రీరామకృష్ణ విద్యానికేతన్ సంయుక్త ఆధ్వర్యంలో రామకృష్ణ పాఠశాల ప్రాంగణంలో ఆదివారం కల్పతరువు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వాహకులు సముద్రాల మధుసుదనాచారి మాట్లాడుతూ.. భక్తులు కోరిన కోర్కెలు సఫలీకృతం కావడానికి ప్రతియేడు జనవరి 1న కల్పతరువు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్ శాస్త్రి, శశిరేఖ, మాధురి, శ్రీనివాసచారి, విద్యార్థులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్‌లో పోలీసు రాజశేఖర్ ఇటీవల ఢిల్లీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం ఆరెంజ్ ట్రావెల్స్ యజమాని ముత్యాల సునీల్‌రెడ్డి పరామర్శించారు. అలాగే కమ్మర్‌పల్లిలో బీజేపీ నాయకుడు సల్లూరి బాలాగౌడ్ ఓ ప్రమాదంలో గాయపడగా ఆయనను పరామర్శించారు.

బహుజనులు రాజ్యాధికారం సాధించాలి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): సీపీయూఎస్‌ఐ వ్యవస్థాపకుడు మారోజు వీరన్న స్ఫూర్తితో దళిత, బహుజనులు రాజ్యాధికారం సాధించాలని ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్ట్ పార్టీ (బహుజన డెమోక్రసీ) నాయకులు మల్లికార్జున్ పేర్కొన్నారు. నగరశివారులోని బోర్గాం(పి)లోగల శ్రామికనగర్‌లో ఆదివారం ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్ట్ పార్టీ (బహుజన డెమోక్రసీ) ఆధ్వర్యంలో మారోజు వీరన్న 61వ జయంతి సభ నిర్వహించారు. ఈసందర్భంగా వారు వీరన్న చిత్రపటానికి పూలమాలలేసి నివాళ్లు అర్పించారు. అనంతరం మల్లికార్జున్ మాట్లాడుతూ.. దళిత, బహుజనులు, ఆదివాసీలు ఏకం కావాలని, వీరన్న స్ఫూర్తితో కులవర్గ పోరాటాలు నిర్మిస్తామన్నారు. నాయకులు రమేష్, నటానియల్ కుమార్, మల్లేష్, పోశన్న, కొంగర బాబు, రవి, తదితరులు పాల్గొన్నారు.



వీరన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



ఎస్టీయూ క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు, ఎస్టీయూ ప్రతినిధులు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని జెడ్పీ కార్యాలయంలో ఆదివారం జిల్లా పరిషత్‌చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు ఎస్టీయు (స్టేట్ టీచర్స్ యూనియన్) నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, కార్యదర్శి ధర్మేంధర్, కోశాధికారి అఫ్జల్‌బేగ్, సభ్యులు పాల్గొన్నారు. అలాగే దివ్యాంగుల యూనియన్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను జెడ్పీ చైర్మన్ ఆవిష్కరించారు. డీఆర్డీవో చందర్‌నాయక్, డీపీవో జయసుధ, ఏపీడీ సంజీవ్‌కుమార్, ఎంపీడీవోలు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

నిజామాబాద్ కల్చరల్: నగరంలోని గాజుల్‌పేట్ సంతాచారి మఠంలో ఆదివారం ప్రముఖ ధార్మికవేత్త శశికాంత్‌జోషి శుభం దినసూచి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కంజర్‌కర్ భూపతిరావు, సంపత్‌కుమారచారి, రొట్టె సురేష్, దివాకర్ రెంజల్‌కర్ తదితర బ్రాహ్మణ ప్రతినిధులు పాల్గొన్నారు.



దివ్యాంగుల యూనియన్ ఆధ్వర్యంలో..



సంతాచారి మఠంలో..

ఉత్తర తిరుపతి క్షేత్రంలో ప్రత్యేక పూజలు




నిజామాబాద్ కల్చరల్: నగరంలోని ఉత్తర తిరుపతి క్షేత్రంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మేయర్ నీతూకిరణ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మైసూర్ దత్తపీఠాదిపతి గణపతి సచ్చిదానంద స్వామిని మేయర్ దర్శించుకున్నారు.

బోరు మోటారు అందజేత

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండల కేంద్రంలోని కట్టకింది హనుమాన్ ఆలయానికి ఆదివారం ఎంపీపీ పస్క నర్సయ్య బోరు బావి మోటారు సెట్టును విరాళంగా అందజేశారు. ఆదివారం ఎంపీపీ మోటారును ప్రారంభించారు. సర్పంచ్ మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ ఉమ్మడి ఆర్మూర్ మండల అధ్యక్షుడు ఆలూర్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కమ్మ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్ సిటీ/నిజామాబాద్ అర్బన్: నిజామాబాద్ రూరల్ మండలం మాధవనగర్ జిల్లా కమ్మ సంఘ భవనంలో ఆదివారం జిల్లా కమ్మ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా కమ్మ సంఘం నూతన అధ్యక్షురాలిగా అప్పనేని లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా పరుచూరి పవన్ కుమార్, సహాయ కార్యదర్శిలుగా నాగళ్ళ శ్రీనివాస్, సురేష్, కోశాధికారిగా ఉప్పనేని అప్పారావు, కోఆప్షన్ సభ్యుడిగా వేములపల్లి గోపీచంద్‌లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో కమ్మ సంఘం నాయకులు పోలవరపు సుబ్బారావు, ములకల ఉమామహేశ్వరరావు, ఏవీఎస్ నారాయణ, వెలగపూడి కేశవరావు, రాయుడు ఆంజనేయులు, గంట సాంబశివరావు, మురకొండ మధు, పాటిబండ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	55,000	వెండి (కిలో)	69,200
22 క్యారెట్స్	50,690	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	15	క్యాప్సికం	30	50
బెండకాయ	50	70	గాజరుగడ్డ	15	30
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	25	40
దొండకాయ	30	60	దోసకాయ	20	40
బీర్నిసుకాయ	30	50	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	20	40	గోబిపువ్వు	15	30
పాలకూర	15	30	బీట్‌రూట్	20	40
మెంతికూర	25	40	గోరు చిక్కుడు	45	60
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	20	40
పుదీనా	40	60			

- ఇందూరు

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	700

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
స్క్రీన్-1-ధమాకా (తెలుగు)-10.50, 01.35, 4.35, 7.25, 10.15
స్క్రీన్-2-టాప్ గేర్ -తెలుగు -10.40,4.20
18 పేజీలు-(తెలుగు)- 1.20
కృషి -7.30 - రాజయోగం -(తెలుగు) -10.30
స్క్రీన్-3- కృషి -(తెలుగు)-10.00
అవతార్-తెలుగు (3డీ)- 1.00,7.15,10.40
లక్కీ లక్ష్మన్ -(తెలుగు)- 4.40
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1-కృషి -తెలుగు -9.50,4.20,10.50
ధమాకా -(తెలుగు)-1.20 7.50
స్క్రీన్-2-అవతార్(3డీ)-(తెలుగు)-10.10 2.10,6.10,10.10
స్క్రీన్-3- 18 పేజీలు-(తెలుగు)-11.15,2.15 10.40 - కొరమీను-(తెలుగు) -5.30
డ్రైవర్ జమున-(తెలుగు)-8.15
స్క్రీన్-4-టాప్ గేర్-(తెలుగు)-10.50,7.35
లక్కీ లక్ష్మన్-(తెలుగు) 1.35
సర్కార్(హిందీ)-4.30
రాజయోగం -(తెలుగు)-10.20
దేవి ధమాకా
నటరాజ్ టాప్ గేర్
లలితామహల్ కృషి
శ్రీదేవి నువ్వే నా ప్రాణం
విజయ్ అవతార్2(3డీ)-(తెలుగు)